RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 10 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 394 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## నందిగ్రామ్‌లో బీజేపీ రికార్డు విజయం

- 1.22 లక్షల ఓట్ల భారీ మెజారిటీ!
- హిసిరాణి రథక్‌కు 1,64,427 ఓట్లు
- కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు 41,674 ఓట్లు
- మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దూరం
- సువేందు అధికారి నందిగ్రామ్‌ను వదులుకోవడంతో ఉపఎన్నిక
- ఈ ఫలితంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం

# నెలన్నరలో భారత్ ట్యాక్సీ

- హైదరాబాద్‌లో అమలుకు చర్యలు షురూ
- డ్రైవర్ల ఎన్‌రోల్‌మెంట్ మొదలు..
- ఇప్పటికే 15 వేల మంది చేరిక...
- డైనమిక్ ఫేర్ బదులు స్థిరమైన చార్జీలు
- రాత్రి 11 నుంచి ఉదయం 6 వరకు 50 శాతం అదనపు చార్జి...
- చార్జి మొత్తం డ్రైవర్లకే... కొన్ని నెలల తర్వాత నామమాత్రపు కమీషన్ కోత




హైదరాబాద్

క్యాబ్ బుక్ చేద్దామంటే ఒకసారి ఒకలా.. మరోసారి మరోలా కనిపించే చార్జీలు..టిప్ ఓకే చేస్తేనే వేగంగా బుక్ అయ్యేలా అల్గారిథమ్ మాయాజాలం... వర్షం కురిస్తే, పీక్ అవర్స్‌లో ఒక్కసారిగా పెరిగే డైనమిక్ ఫేర్‌లతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్న పలు రవాణా అగ్రిగేటర్లకు సవాల్ విసురుతూ 'భారత్ ట్యాక్సీ'హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. నవంబరు నెలాఖరుకు దీన్ని ప్రారంభించే యోచనలో నిర్వాహకులున్నారు. నగరంలో క్యాబ్, ఆటో డ్రైవర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ కూడా జరుగుతోంది. ఇప్పటికే 15 వేల మంది డ్రైవర్లు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ నెలాఖరునాటికి లక్షన్నర మంది చేరతారని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి క్యాబ్‌లు, ఆటోలను తిప్పనున్నారు. రాష్ట్రంలో అగ్రిగేటర్ పాలసీ - మిగతా2లో



## బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం

అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని - మిగతా3లో



## తమిళనాడులో సీఎం విజయ్‌కు బూస్ట్

- రెండు ఉప ఎన్నికల్లోనూ టీవీకే ఘన విజయం!
- మదురాంతకంలో మరగతం కుమరవేల్ 17,554 ఓట్ల మెజారిటీతో విజయం
- ధారాపురంలో 10,196 ఓట్ల మెజారిటీతో గెలిచిన సత్యభామ
- అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో అనివార్యమైన ఉపఎన్నికలు
- 4 నెలలుగా చేసిన పనులకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా టీవీకే నేతల అభివర్ణన
- ఈ విజయాలతో విజయ్ ప్రభుత్వానికి రాజకీయంగా ఊరట

## స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర



- ఎన్నికలు జరగకపోతే రూ. 12,500 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి
- బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- గతంలో వైసీపీయే రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శ
- ఓటమి భయంతోనే వైసీపీ కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకుంటోందని వ్యాఖ్య

## తెలంగాణలో విద్యుత్ మంటలు..



- అటు ఎల్‌నినో.. ఇటు పెరిగిన డిమాండ్..
- కరెంట్ కొట్లాటలు అనే టాపిక్ రాగానే.. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఠక్కున గుర్తొచ్చేదేంటి.. ఇంకేటి..?
- బషీర్‌బాగ్ ఫైరింగ్ ఎపిసోడ్.
- విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాలు రోడ్డెక్కితే పోలీసులు తుపాకులకు పనిచెప్పారు.
- అప్పటి ప్రభుత్వంపై పడ్డ ఆ తూటా మరక ఇప్పటికీ చెరిగిపోలేదు
- తర్వాత రాష్ట్రం విడిపోయింది. కొత్త ప్రభుత్వం వచ్చింది.. పోయింది.
- పాతికేళ్ల తర్వాత మళ్లీ తెలంగాణలో బషీర్‌బాగ్ ఎపిసోడ్‌ను మెమొరీ బ్యాంక్ నుంచి మళ్లీ బైటికి తీశారు
- ఈసారి కరెంట్ తీగల సబ్జెక్ట్‌లో ఎఫెన్స్ గేమ్ ఆడుతోంది కారు పార్టీ.
- కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న డిఫెన్స్ గేమ్ ఏంటి?

హైదారాబాద్

మోటార్లకు మీటర్లు పెడితే ఊరుకునేది లేదని, 24 గంటల కోతల్లేని కరెంట్ ఎక్కడని.. నిన్నమొన్నటిదాకా సోసోగానే కొట్లాడింది కారు పార్టీ. ఇప్పుడు ఫుల్‌టుఫుల్ కరెంట్‌నే మెయిన్ ఎఫైర్‌గా మార్చుకుని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. ఉత్పత్తి, నిర్వహణా లోపాలు, కోతలు, ప్రైవేటీకరణ ఎత్తుగడలు.. ఇలా అన్ని వైపుల నుంచీ ఎటాక్ షురూ చేసి, విద్యుత్ శాఖనే ఉక్కిరిబిక్కిరి చేయాలన్నది బీఆర్ఎస్ ఆలోచన. కానీ, కరెంట్ మంత్రి భట్టి అంత ఈజీగా ఉక్కిరిబిక్కిరి అయ్యేలా కనిపించడం లేదు. ప్రతిపక్షం తీరును ఎండగడుతూనే, ప్రభుత్వ పక్షాన కావల్సినంత వివరణ ఇచ్చుకుంటున్నారు. సర్కారువారిని ఉక్కపోతకు గురిచేయాల్సిందేనన్న కమిట్‌మెంట్‌ని మాత్రం వదిలిపెట్టడం లేదు బీఆర్ఎస్. అందుకేనేమో, పవర్ సెక్టార్ చుట్టూ స్టేట్‌వైడ్ పొలిటికల్ వార్.. ఇలా హైపర్ టెన్షన్లు పుట్టిస్తోంది. కరెంట్ తీగల చుట్టూ కందిరీగల్లా మూగిననట్టున్నాయి తెలంగాణలో అధికారప్రతిపక్షాలు. మీ పదేళ్లు, మా మూడేళ్లు అంటూ తెలంగాణలో కరెంటు శాఖ - మిగతా3లో

## విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు





## నెలలోగా దరఖాస్తులు క్లియర్

- జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..
- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

హైదారాబాద్

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. - మిగతా3లో




## ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

మహాన్ న్యూస్

# బీవీఎం స్కూల్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 9** ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట సంగారెడ్డి బైపాస్:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను సంగారెడ్డి బైపాస్‌లోని బీవీఎం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనూష్మ కార్తీక్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడగా, విద్యార్థుల ఆటపాటలు, ఉత్సాహభరితమైన సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా అలంకరించారు. రంగురంగుల పూలతో రూపొందించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలు, ఆనందోత్సాహాలు పాఠశాల ప్రాంగణంలో పండుగ శోభను నింపాయి. బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. పూలను పూజించే సంప్రదాయం, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధం, మహిళల ఐక్యత, కుటుంబ శ్రేయస్సు, సాంస్కృతిక వారసత్వం వంటి అంశాలను విద్యార్థులకు పరిచయం చేసేలా వేడుకలు సాగాయి. పుస్తకాల ద్వారా పొందే విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండటం కూడా ముఖ్యమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పాఠశాల ప్రిన్సిపల్ అనూష్మ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. బతుకమ్మ పాటలతో పాటు సంప్రదాయ ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐకమత్యం, స్నేహభావం, పరస్పర గౌరవం పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి పట్ల గౌరవం కలుగుతుందని ఈ వేడుకలు తెలియజేశాయి. విద్యార్థులు చిన్నతనం నుంచే మన పండుగల విశిష్టతను తెలుసుకొని, భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాలను అందించాలనే సందేశంతో బీవీఎం స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. పూల సౌందర్యం, విద్యార్థుల సందడి, తెలంగాణ సంప్రదాయాల ప్రతిబింబంగా ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించడం పట్ల పాఠశాల వాతావరణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్కూల్



యాజమాన్యం అలాగే స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు జి శ్రీవాణి జి కవిత జి సుజాత విద్యార్థి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు

## అక్టోబర్ 10 శనివారం నిరసన ర్యాలీ కార్యక్రమం

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 9-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. ప్రియమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులకు, చలో నిర్మల్ ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం -- ఓటును కాపాడుదాం, దేశాన్ని కాపాడుదాం ఏ ఐ సి సి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు నిర్మల్ డిసిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి నాయకత్వంలో "చలో నిర్మల్ " భారీ ర్యాలీ నిర్వహించబడుతోంది.



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఎస్ఐఆర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న "చలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్ -- సేవ్ డెమోక్రసీ" నిరసన ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరుతున్నాము. డిమాండ్: సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే అరెస్ట్ చేసి, రాజీనామా చేయాలి. ఎస్ఐఆర్ రద్దు. ఈవీఎంలను రద్దు చేసి, ఎన్నికల సమయంలో బ్యాలెట్ పేపర్లను తిరిగి తీసుకురావాల ని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము తేదీ: అక్టోబర్ 10 శనివారం సమావేశ స్థలం స్థానిక మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ ప్రారంభమై ఆర్డీవో కార్యాలయం ముందు ఉన్న గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహం వరకు సమయం ఉదయం 11:00 గంటలకు నిర్మల్ లో నిరసన భారీ ర్యాలీ కొనసాగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు నిర్మల్ జిల్లా నాయకులు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు వైస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, లైబ్రరీ చైర్మెన్ లు, వివిధ టెంపుల్ చైర్మన్ లు డైరెక్టర్లు,పట్టణ నాయకులు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను. సీనియర్ నాయకులు మరియు ఇండియా కూటమి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు మరియు కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## శ్రీ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ పై అవగాహన( కాంగ్రెస్ పార్టీ).



**మహాను న్యూస్ అక్టోబర్ 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేదిక బాచుపల్లి పార్టీ ఆఫీస్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు ఇప్పటికే ఓటల్ జాబితాలో పేర్లు ఉన్నవారు తమ పేరు, చిరునామా ఇతర వివరాలను పరిశీలించుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలని తెలిపారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువ అయినదని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు హక్కు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ పట్టభద్రులకు ఓటర్ నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదయాల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషరీస్ చైర్మన్ మన్యం రాజు, డిసిసి కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు కోరిక మేరకు రామచంద్రపురం డివిజన్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పర్యటించిన వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ గారు.

**అక్టోబర్ 09 ఎం నవీన్ మోహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** పదవి తదనంతరం కూడా ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అని తెలుపుతూ,ఈరోజు రామచంద్రపురం డివిజన్ లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ లో జోనల్ కమీషనర్,డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్,ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఈఈ వెంకటరమణ,ఏఈ శివ మరియు అన్ని విభాగాల అధికారులలో కలిసి కాలనీ లో ఉన్న పలు సమస్యల గురించి పర్యటించి,వెంటనే సమస్యలు అన్ని పరిష్కారానికి నిధులు మంజూరు చేసి,ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని కోరిన తాజా మాజీ కార్పొరేటర్ గారు. అలాగే కాకతీయ నగర్ కాలనీ లో నూతనంగా హెచ్ఎండీఏ ద్వారా నిర్మించిన కాకతీయ నగర్ థీమ్ పార్క్ లో పర్యటించి,అనంతరం ఇప్పటి నుంచి హెచ్ఎండిఏ నుంచి సీఎంసీ కి పార్క్ ను హ్యాండ్ ఓవర్ చేయడంతో,అక్కడ జరిగిన అభివృద్ధి మరియ ఇతర ఇతర పనులను కూడా తాజా మాజీ కార్పొరేటర్ గారితో కలిసి పర్యటించిన జోనల్ కమిషనర్ గారు.పార్క్ ను ఎక్కడ లేని విధంగా ఎంతో సుందరంగా తాజా మాజీ కార్పొరేటర్ గారి ఆలోచనలతో అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సమస్యలు అన్ని పరిష్కారం కొరకు నిధులు మంజూరు చెయ్యాలి అని వినతిపత్రం ఇచ్చిన తర్వాత పరిశీలించి జెడ్సీ గారు సమస్యలు పరిష్కరిస్తామని తాజా మాజీ కార్పొరేటర్ గారికి హామీ ఇవ్వడం జరిగింది.



## రజకుల జీవనోపాధికి భరోసా.. వృత్తి అభివృద్ధికి చేయూత!

### పీఎం విశ్వకర్మ యోజనతో ఆధునిక పరికరాల పంపిణీ

### ఎంపీ రఘునందన్‌రావు సహకారంతో 18 మంది రజకులకు వాషింగ్ మిషన్లు

**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 09:** సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రజక వృత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందించే లక్ష్యంతో ప్రధానమంత్రి పీఎం విశ్వకర్మ యోజన కింద వాషింగ్ మిషన్లను పంపిణీ చేశారు.మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సహకారంతో దుబ్బాక మండల కేంద్రంలో 18 మంది రజక వృత్తిదారులైన లబ్ధిదారులకు బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వాషింగ్ మిషన్లను అందజేశారు. వృత్తికి ఆధునిక హంగులు.. జీవనోపాధికి కొత్త ఆశలు రజక వృత్తిదారులు తమ రోజువారీ పనుల్లో ఎదుర్కొంటున్న శ్రమను తగ్గించి, వృత్తిని మరింత సులభతరం చేసేందుకు వాషింగ్ మిషన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఆధునిక పరికరాల వినియోగంతో తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తిచేసుకునే అవకాశం కలగనుంది. తద్వారా వృత్తిదారుల పనిభారం తగ్గడంతో పాటు వారి జీవనోపాధిని మెరుగుపరచుకునేందుకు దోహదపడనుంది. సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం తరతరాలుగా సంప్రదాయ వృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న రజక కుటుంబాలకు ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. వృత్తిదారులకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకునేందుకు ప్రోత్సాహం లభించనుంది. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు అండగా నిలవడం, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం, వృత్తులను ఆధునికీకరించడం వంటి లక్ష్యాలకు ప్రాధాన్యం లభిస్తోంది. వాషింగ్ మిషన్ల పంపిణీతో లబ్ధిదారుల కుటుంబాల్లో వృత్తిపరమైన అభివృద్ధిపై ఆశలు చిగురించాయి.ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, దిశ కమిటీ మెంబర్ ప్రవీణ్, రమేష్ రెడ్డి, తోగుట రవీందర్,రాజేష్, నాయకులు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా భవానీ మాత ఆగమన్ ఊరేగింపు



**మహాన్ న్యూస్ సంగారెడ్డి : అక్టోబర్:9** భక్తుల ఆటపాటలు.. అమ్మవారికి ఘన స్వాగతం సంగారెడ్డి: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో భవానీ మాత ఆగమన్ ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం బ్రాహ్మణవాడలో శ్రీ దుర్గాభవాని యాత్ర అసోసియేషన్ సభ్యులు రా. రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో భవానీ మాత ఆగమన్ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి బ్రాహ్మణవాడ వరకు సాగిన ఊరేగింపులో అమ్మవారికి భక్తులు ఘన స్వాగతం పలికారు. భక్తుల ఆటపాటలు, ఉత్సాహభరిత వాతావరణం మధ్య ఊరేగింపు వైభవంగా కొనసాగింది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి మల్లికార్జున మంత్ర్య అప్పాజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మందిరం వద్ద గంగా శ్రీదేవి హారతి వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్ జగన్‌తో పాటు భక్తులు, కాలనీవాసులు, గ్రామస్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవానీ మాత ఆగమన్ ఊరేగింపుతో బ్రాహ్మణవాడలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తుల జయజయధ్వానాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

## ఎస్సీ సబ్‌ప్లాన్‌ను పునరుద్ధరించాలి

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9** ఎస్సీ సబ్‌ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి, దళితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐనూూా ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ వెంకట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐనూూా జిల్లా కన్వీనర్ గడ్డం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. దళితులపై దాడులు, కుల వివక్షను అరికట్టడంలో ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ పేరుతో రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలని, అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని, ఇందిరమ్మ, డబుల్ బెడ అలాగే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పారిశ్రామిక రుణాల సబ్సిడీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఐనూూా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కీర్తి కుమార్, రవికుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మాన్యవార్ కాన్సిరాం గారి జయంతిని నిర్వహించడం జరిగింది.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 9-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ జిల్లా అధికార ప్రతినిధి ముద్రబోయిన లీగల్ అడ్వైజర్స్ బోడిగం శ్రీకాంత్ సుంకరి రాజు చారి జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్ సగం మోహన్దాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ అశోక్ ముదిరాజ్ దిలావర్పూర్ మండల అధ్యక్షులు మోర స్వామి ప్రధాన కార్యదర్శి సబ్బని మురళి సారంగాపూర్ మండల కార్యదర్శి ముద్దం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా బస్టాండ్ లో కిక్కిరిసిన జనం, ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేది: 9-10-2026. మహన్ న్యూస్ ప్రతినిధి భైంసా. శుక్రవారం నుండి దసరా సెలవులు ప్రారంభం కావడంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది .వివిధ ప్రాంతాలనుండి విద్యార్థులు తమ తమ గ్రామానికి వెళ్తుండంతో సమయానికి బస్సు సౌకర్యం కల్పించక పోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.భైంసా నుండి వివిధ గ్రామాలకు వెళ్ళాల్సిన ప్రయాణికులకు బస్సులు సర్వీసులు సకాలంలో సమయ పాలన పాటించడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసే దేంలేక కొందరు జీపులు,ఆటోల ద్వారా ఆయా గ్రామాలకు వెళ్తున్నారు.ఇప్పటికైనా ఆర్.టీ.సీ.అధికారులు బస్సులు సకాలంలో నడపాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# కాన్షిరామ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

కాన్సిరాం గారి వర్దంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 మార్చ్ 1934 రోజున మరణము, 9 అక్టోబర్ 2006 రోజున బహుజన్ నాయక్ లేదా మాన్యవర్ సాహెబ్ కాన్షిరాం అని కూడా పిలుపబడి ఈయన భారత దేశంలోని కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న అంటరాని సమూహాలతో సహా వెనుకబడిన లేదా నిమ్న కుల ప్రజలపై బహుజనుల అభ్యున్నతి మరియు రాజకీయ సమీకరణ కోసం పనిచేసిన ఒక భారతీయ రాజకీయవేత్త మరియు సంఘసంస్కర్త ఈ లక్ష్యంతో కాన్సిరాం 1971లో దళిత సోషిత్ సమాజ్ సంఘర్ష సమితి డిఎస్4 ఆల్ ఇండియా బ్యాక్ కోడ్ ఎస్ సి ఎస్ టి ఓ బి సి మరియు మైనార్టీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు 1984లో బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీని స్థాపించినాడు 2003లో ఆయన బీఎస్పీ నాయకత్వాన్ని తన శిష్యురాలైన మాయవతికి అప్పగించినాడు ఆమె ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగుసార్లు పనిచేశారు బహుజన సమాజ్ పార్టీ మొదటి అధ్యక్షుడు పదవి కాలం 14 ఏప్రిల్ 1984 నుండి 18 సెప్టెంబర్ 2003 వరకు రాజ్యసభ పార్లమెంట్ సభ్యుడు పదవి కాలం, 5 జూలై 1998 నుండి, 4 జూలై 206 వరకు లోక్సభ పార్లమెంటు సభ్యుడు పదవీకాలం, 9 మే 1996 నుండి, 4 డిసెంబర్ 997 వరకు వ్యక్తిగత వివరాలు కాన్షీరామ్ గారు 15 మార్చ్ 1934 రోజున రూపం నగర్ పంజాబ్ రాష్ట్రం బ్రిటీష్ ఇండియా భారత దేశంలో పుట్టినాడు మరణము 9 అక్టోబర్ 2006 వయసు 72 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం పార్టీ బహుజన సమాజ్ పార్టీ బాల్యం కాన్షిరాం 15 మార్చ్ 1934 రోజున బ్రిటీష్ ఇండియాలోనే పంజాబ్ రాష్ట్రం రూపర్ జిల్లా కవాసపూర్ సమీపంలోని ప్రతిపూర్ బుంగ గ్రామంలో చమార్కులానికి చెందిన రాందాస్య సిక్కు కుటుంబంలో జన్మించినాడు ముఖ్యంగా అతను తన బాల్యం లేదా యవ్వనంలో పెద్దగా సామాజిక వివక్షకు గురికావడమే కాన్సిరాం ఈ విషయాన్ని ఫ్రెంచ్ రాజకీ య శాస్త్రవేత్త కృష్ణ ఒక ఇంటర్వ్యూలో ప్రస్తావించినాడు సిక్కు గురువుల బోధనలు మరియు సమానత్వంలో కూడుకున్నవి అని మరియు మతం మార్చుకున్న చమార్లకు కనీసం కొంత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంది అని తెలిసింది సైనికుల కుటుంబానికి చెందిన ఒక యువ సిక్కుగా అతను పంజాబ్లోని పాఠశాలల్లో వేద కళాశాలలో ఉన్నప్పుడు తన కులం గురించి పెద్దగా తెలియదు వివిధ స్థానిక పాఠశాలలో చదువుకున్న తర్వాత రామ్ 1956లో రోపర్ లోని ప్రభుత్వ కళాశాల నుండి బిఎస్సి పట్టా పొందినాడు కెరీర్ కాన్సిరాం పూణేలోని ఎక్స్ప్లొటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లేబరేటరీ కార్యాలయంలో చేరినాడు ఈ సమయంలోనే ఆయన మొదటిసారి కుల వివక్షను అనుభవించినాడు మరియు 1964లో ఆయన కార్యకర్తగా మారారు డిఆర్ అంబేద్కర్ రాసిన అన్ని రిలేషన్ ఆఫ్ క్యాస్ట్ పుస్తకాన్ని చదివి అంబేద్కర్ పుట్టినరోజును పురస్కరించుకొని సెలవు దినాన్ని పాటించాలనుకున్న ఒక దళిత ఉద్యోగిపై వివక్షను చూసిన తర్వాత ఆయన దీనికి ప్రేరేపించబడ్డాడు ఆయనను ఆరాధించేవారు పేర్కొంటారు అంబేద్కర్ మరియు ఆయన తత్వశాస్త్రం ద్వారా బలంగా ప్రేరణ పొందినాడు రామ్ మొదట్లో రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్బిఐ కి మద్దతు ఇచ్చినాడు కానీ భారత జాతీయ కాంగ్రెస్తో కానీ సహకారంతో నిరాశ చెందినాడు 971లో ఆయన ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఓ బి సి మరియు మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్థాపించినాడు మరియు 978లో ఇది బిఏ ఎం సి ఈ యొక్క మారింది షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగులు వితల మేరకబడిన తరగతులు మరియు మైనార్టీలకు చెందిన విద్యావంతులైన సభ్యులను అంబేద్కర్ సూత్రాలకు మద్దతు ఇచ్చేలా ఒప్పించడమే ఈ సంస్థ లక్ష్యం బి ఏ ఎం సి డబ్ల్యూ రాజకీయ లేదా మతపరమైన సమస్త కాదు మరియు దాని లక్ష్యం కోసం ఆందోళన చెందాలని ఉద్దేశం కూడా దానికి లేదు

సూర్యకాంత్ వాగ్మోర్ ప్రకారం ఇది దళితులలో సాపేక్షంగా బాగా ఉన్న ఎక్కువగా పట్టిన ప్రాంతాలు మరియు చిన్న పట్టణాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ వారి అంటరాని గుర్తింపు నుండి పక్షికంగా దూరం చేయబడిన వర్గాన్ని ఆకర్షించింది తర్వాత 1981లో రామ్ దళిత సమాజ్ సంఘర్ష సమితి డి ఎస్ ఎస్ ఎస్ లేదా డీఎస్ అనే మరో సామాజిక సంస్థలు ఏర్పాటు చేసిన ఆయన దళిత ఓట్లను ఏకీకృతం చేసే ప్రయత్నాన్ని ప్రారంభించి 1984లో బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పీని స్థాపించినాడు ఆయన 1984లో చత్తీస్గఢ్లోని జాంగ్ గిరి చంప స్థానం నుండి తన మొదటి ఎన్నికలలో పోటీ చేసినారు బీఎస్పీ ఉత్తరప్రదేశ్లో విజయం సాధించింది ప్రారంభంలో దళితులు మరియు ఇతర వెనుకబడిన తరగతుల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఇబ్బంది పడింది కానీ తరువాత మాయవతి నాయకత్వంలో ఈ అంటరానితనాన్ని తగ్గించింది 1982లో పూనా ఒప్పందం యొక్క 50వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన తన ఏకైక పుస్తకమైన ది మాన్ ఏజ్ ను ప్రచురించినాడు దళిత విముక్తి కోసం పనిచేసిన జ్యోతిరావు పూలే బిఆర్ అంబేద్కర్ పెరియార్ మరియు మరెన్నో తిరుగుబాటు స్ఫూర్తిలకు ఆయన ఈ పుస్తకాన్ని అంకితం చేసినాడు పూనా ఒప్పందంలో బ్రిటీష్ వారి నుంచి ప్రత్యేక నియోజకవర్గం సంపాదించడానికి తీవ్రంగా కృషి చేసిన అంబేద్కర్ మహాత్మా గాంధీ ఆమరణ నిరాహార దీక్ష కారణంగా అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చింది ఒకవేళ తాను అలా చేయకపోయినా ఉంటే అప్పుడే పుట్టుకొస్తున్న దళిత ఉద్యమానికి ఎదురయ్యే పరిణామాల గురించి అంబేద్కర్ భయపడ్డాడు ప్రత్యేక నియోజకవర్గాలు దళితులకు స్వయం ప్రతిపత్తిని అధికారాన్ని కల్పించి ఉండేవని తద్వారా జనాభాలో సాపేక్షంగా తక్కువగా ఉన్న అగ్రవర్ణాల వారి శక్తిని బలహీనపరిచి ఉండేదని రామ్ విశ్వసించినాడు గాంధీ అంబేద్కర్ చేత ఒప్పందంపై సంతకం చేయించినారు తద్వారా దళితులకు ఓటమి తప్పదని పరీక్షంగా సూచించినారని రామ్ వాదించినాడు ఇది నేరుగా డి చెమ్మ ఏజ్ తొత్తుల యుగం కు దారితీసింది ఈ యుగంలో దళిత నాయకులు అగ్రవర్ణాల వారికి తొత్తులుగా మారారు దళిత ఓటర్లకు వారికోసం రిజర్వ్ చేయబడిన సీట్లలో కూడా తమ ప్రతినిధులను ఎన్నుకోవడంతో పెద్దగా ప్రాతినిధ్య ఉండేది కాదు జగ్జీవన్ రామ్ మరియు రామ్ విలాస్ పాశ్వాన్ వంటి దళిత నాయకులను వర్ణించడానికి రామ్ ఈ పదాన్ని ఉపయోగించినాడు ఇతర పార్టీలతో కలిసి పని చేయడం ద్వారా రాజీ పడటం కంటే దళితులు తమ సొంత ప్రయోజనాల కోసం రాజకీయంగా పనిచేయాలని ఆయన వాదించాడు ఈ చెంచా యుగంలో దళితులలోని ఒక వర్గం అవకాశవాద సమీకరణ కాన్సిరాం చెప్పినట్లుగా ఉన్నత వర్గాల పరాయికరణకు దారితీస్తుంది దళిత ఉన్నత వర్గం అనేసి వేయబడిన మరియు దోపిడీకి గురైన సమాజానికి తిరిగి చెల్లించడం ద్వారా ఈ పరాయికరణను అధికమించగలరు బిఎస్పీ స్థాపించిన తర్వాత రామ్ మాట్లాడుతూ పార్టీ మొదటి ఎన్నికలలో ఓడిపోవడానికి తర్వాత ఎన్నికలలో గుర్తింపు పొందడానికి మూడవ ఎన్నికలలో గెలవడానికి పోరాడుతుందని అన్నారు 1988లో అతను అలహాబాద్ భవిష్యత్తు ప్రధానమంత్రి బీపీ సింగ్ కు వ్యతిరేకంగా పోటీ చేసి ఆకట్టుకునేలా రాణించినప్పటికీ దాదాపు 70 వేల కోట్లతో ఓడిపోయినాడు ఆయన 1989లో తూర్పు ఢిల్లీ లోక్సభ నియోజకవర్గ నుండి హెచ్ కె ఎల్ భగత్కు వ్యతిరేకంగా మరియు ఆమేతి లోక్సభ నియోజకవర్గం నుండి రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా పోటీ చేసి విఫలమయ్యాడు మరియు రెండు స్థానాల్లోనూ మూడవ స్థానంలో నిలిచినాడు ఆ తరువాత ఆయన హోషియాపూర్ నుండి 11వ లోక్సభకు 1996 నుండి 1998 వరకు ప్రాతినిధ్యం వహించినాడు కాన్సిరాం ఉత్తరప్రదేశ్లోని ఎటావా నుండి కూడా లోక్ సభకు సభ్యుడిగా ఎన్నికయ్యారు 1992లో బాబ్రీ మసీద్ కోవచ్చు కదా తర్వాత వెనుకబడిన మరియు దళిత కులాల మధ్య




ఐక్యతను సృష్టించడం ద్వారా మతతత్వ శక్తులను అధికారానికి దూరంగా ఉంచడానికి చేతులు కలిపినారు మరియు మైల్ ములయం కాన్షిరాం హవామే ఊదు గయే జైశ్రీరామ్ ములాయం మరియు కాన్సిరాం కలిసినప్పుడు జైశ్రీరామ్ మాయమవుతుంది అని రాజాధారణ పొందిన నినాధాన్ని ఇచ్చారు ఎన్నికల తర్వాత మూలయం సింగ్ యాదవ్ నాయకత్వంలో యూపీలో సమాజ్వాది పార్టీ మరియు బహుజన్ సమాజ్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది అయినప్పటికీ కొన్ని విభేదాలు మరియు మాయావతి యొక్క ఆశయం కారణంగా ఈ కూటమి జూన్ 1995లో విడిపోయింది మాయావతి బిజెపి మద్దతుతో మొదటిసారి ఉత్తరప్రదేశ్లో ముఖ్యమంత్రి అయ్యారు 1990ల చివరలో రామ్ బిజెపిని భారత దేశంలో అత్యంత అవినీతి మహాభ్రెస్టు పార్టీగా మరియు భారత జాతీయ కాంగ్రెస్ సమాధి పార్టీ మరియు జనతాగళ్లను సమానంగా అవినీతి మైనవని అభి వర్ణించాడు అతను మాయవతిని తన వారసురాలిగా ప్రకటించినరో మరణము కాన్షిరాం వ్యాధిగ్రస్తుడు అతనికి 1994లో గుండెపోటు 1994 లో మెదడు ధమని రక్తం గడ్డ కట్టడం మరియు 2003లో పక్షవాతం వచ్చాయి అతను 72వ సంవత్సరాల వయసులో 9 అక్టోబర్ 2006న న్యూఢిల్లీలో తీవ్రమైన గుండెపోటుతో మరణించిన అతను రెండు సంవత్సరాల పైగా దాదాపు మంచానికి పరిమితం అయ్యాడు అతని కోరికల ప్రకారం మాయ వచ్చి చితికి విప్పంటించడంతో బౌద్ధ సంప్రదాయం ప్రకారం అతని అంతక్రియలు జరిగినాయి అతని అస్థికలను ఒక కలశంలో ఉంచి ప్రేరణ స్థల్ వద్ద ఉంచినారు అక్కడ చాలామంది ప్రజలు నివాళులర్పించారు తన సంతాపం సందేశంలో భారత ప్రధాని మన్మోహన్ సింగ్ మన కాళ్లకు గొప్ప సంఘసంస్కర్తలు ఒకరు ఆయన రాజకీయ ఆలోచనలు మరియు ఉద్యమాలు మన రాజకీయ పరిణామాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి ఆయనకు సామాజిక మార్పుపై విస్తృత అవగాహన ఉంది మరియు మన సమాజంలోని వివిధ అన్నగారిన వర్గాలను ఏకం చేసి వారి గొంతు వినిపించే రాజకీయ వేదికను అందించగలిగినాడు అని అభివర్ణించినా రామ్ నాయకత్వంలో 1999 పార్లమెంటు ఎన్నికల్లో బీఎస్పీ 14 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంది ఈరోజు కన్షీరామ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్ణాటక అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఓం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామినే నమః



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 9-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానము, నిర్మల్ దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మీ అమ్మవారికి 9 రోజుల కుంకుమ అలంకరణ దసరా నవరాత్రుల శుభ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానమునందు కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు సమర్పించిన కుంకుమతో 9 రోజుల పాటు విశేష కుంకుమ అలంకరణ నిర్వహించబడుతుంది. ప్రత్యేక అర్చన తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8:00 గంటలకు సాయంత్రం 6:00 గంటలకు శ్రీ సూక్తము మరియు వ్యూహలక్ష్మి మంత్రంతో అమ్మవారికి ప్రత్యేక అర్చన నిర్వహించబడును. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యము కూడా సమర్పించవచ్చు. కుంకుమ ఓ గాజుల సమర్పణ -- భక్తులకు ప్రత్యేక విజ్ఞప్తి కుంకుమ పరిమాణం: పావు కిలో (250 గ్రాములు) లేదా 1 కిలో
కుంకుమ రకం: ప్యాకెట్ రూపంలో ఉన్న మెరూన్ కలర్ కుంకుమ మాత్రమే
గాజులు: పసుపు/పచ్చ రంగు గాజులు -- 2 నుంచి 6 సైజు వరకు
భక్తులు తీసుకువచ్చిన కుంకుమ మరియు గాజులను కార్యనిర్వహణాధికారి శ్రీ భూమయ్య గారు, సూపరింటెండెంట్ శ్రీ రవికిషన్ గౌడ్ గారు, ఎక్స్-అఫిషియో/ప్రధాన అర్చకులు శ్రీ నవీన్ అయ్యగారు లేదా పాలకవర్గ సభ్యులకు అందజేయగలరు. కుంకుమ సమర్పించే సమయంలో ?50/- టికెట్ తీసుకుని, తమ గోత్రనామాలను చదివించి ఈ పవిత్ర సేవలో పాల్గొనవచ్చు. ముఖ్య గమనిక: నవరాత్రుల ప్రారంభానికి ముందే భక్తులు సమర్పించిన కుంకుమతో శ్రీ లక్ష్మీ అమ్మవారికి 9 రోజుల పాటు విశేష అలంకరణ నిర్వహించబడుతుంది. నవరాత్రులు మరియు దసరా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం, అమ్మవారి సేవలో తొమ్మిది రోజుల పాటు ఉంచిన పవిత్ర కుంకుమ మరియు గాజులను "కుబేర కుంకుమ" ప్రసాదంగా భక్తులకు అందజేయబడుతుంది. ప్రత్యేక కార్యక్రమం -- దాండియా / కోలాటం తేదీ: 17-10-2026 (శనివారం) సమయం: ఉదయం 10:30 గంటలకు దసరా నవరాత్రుల సందర్భంగా దేవస్థానంలో దాండియా / కోలాటం కార్యక్రమం నిర్వహించబడుతుంది. గమనిక: దాండియా కోలాటం కర్రలు భక్తులే స్వయంగా తీసుకురావలెను. అన్నప్రసాదం: మధ్యాహ్నం 12:00 గంటలకు
ఈ పవిత్రమైన సేవలు మరియు కార్యక్రమాలలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరుచున్నాము. ఇట్లు: ఆమెడ శ్రీనివాస్ చైర్మన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానము, నిర్మల్ దేవస్థాన అధికారులు శ్రీ భూమయ్య గారు కార్యనిర్వహణాధికారి శ్రీ రవికిషన్ గౌడ్ గారు సూపరింటెండెంట్ శ్రీ నవీన్ అయ్యగారు ఎక్స్-అఫిషియో సభ్యులు ఓ ప్రధాన అర్చకులు పాలకవర్గ సభ్యులు ముదారపు గంగాధర్ -- 9177450717 శ్రీ కోటగిరి శ్రీధర్ -- 9849919479 శ్రీ నాంపల్లి రాజేందర్ -- 9440386830 శ్రీ సుంకరి భీమేష్ -- 9908151216 శ్రీ కృష్ణవేణి దేవేందర్ గౌడ్ -- 9246970702 శ్రీ అనిత జాదవ్ -- 9440018530

## రోడ్డు పై మక్కలు, సోయా విత్తనాలతో పొంచి ఉన్న ప్రమాదం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది** :9-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో కుబీర్ నుండి భైంసా వరకు వెళ్ళే రహదారి పై మక్కలు, సోయా విత్తనాలు అరబోయడంతో రోడ్డు పై ప్రతిరోజూ కొన్ని వందల వాహనాల ప్రయాణం చేస్తుంటారు.ఇలా రహదారి పై ఆర బెట్టడం ద్వారా అటు వైపు వెళ్ళే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనాలు నడిపే వారికి ధాన్యం సరిగ్గా కళ్ళకు కనిపించకపోవడంతో అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు తగిన సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహన చోదకులు వేడుకుంటున్నారు.

## రోజున ఉదయం 10 గంటలకు బీసీఐఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మీ కర్నాటి

బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ గౌరవ చిరంజీవులు గారి ఆధ్వర్యంలో జరుగు జనగామ జిల్లా కేంద్రంలో బీసీల ఐక్యత గురించి బీసీల స్థితిగతుల గురించి జనగామ జిల్లా బీసీఐఎఫ్ వారి ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమాన్ని జనగామ జిల్లా బీసీ సమాజం నేత సమాజం చేనేత సమాజం మా పద్మశాలి సమాజం అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని కోరుకుంటూ మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ ఐఏఎస్ చిరంజీవులు గారు రావడం జరుగుతుంది కాబట్టి వారి ప్రసంగాన్ని వారి సూచనలను వారు బీసీల వాటాల కోసం మరియు ప్రస్తుతం రానున్న రోజులలో కాబోయే బీసీ యువతీ యువకులు, బీసీ విద్యార్థిని విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు మరియు రాబోయే రోజులలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మన తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 నుండి 60 సీట్లు పెంచబడుతున్నందువలన ఇప్పటినుండి మన బీసీ సామాజిక వర్గం బీసీలలో ఉన్నటువంటి యావత్తు బీసీ సామాజిక వర్గం నేత సామాజిక వర్గం చేనేత సామాజిక వర్గం మనందరం కూడా రాబోయే రోజులలో ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్సీలుగా ఎంపీలుగా చట్టసభలలో ప్రవేశించి మన హక్కులను సాధించి మన బీసీ సామాజిక వర్గానికి జరుగుచున్న అన్యాయాన్ని అరికట్టాలని చట్టసభలలో గొంతు వినిపించాలని గౌరవ చిరంజీవులు గారి ఆధ్వర్యంలో వారి గొడుగు కింద మన అందరం ప్రయాణించాలని మన అందరము చిరంజీవి గారికి మద్దతు ప్రకటించి వారి వెనువెంటే ఉండి వారి సూచనలు పాటిస్తూ వారి సహాయ సహకారాలు అందుకుంటూ చిరంజీవులు గారికి మద్దతు ప్రకటించి వారి ప్రయాణంలో మనందరం భాగస్వాములు కావాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్



మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి, ముఖ్య గమనిక ఈ సమావేశంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసిన జనగామ జిల్లా కమిటీ వారు అని తెలియపరుస్తూ వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి మనోహర్

## శుక్రవారం రోజున దుబ్బాక కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గ బీసీ వర్గాల ఆధ్వర్యంలో నిర్వహించిన




బీసీ హక్కుల పోరాట సభలో పాల్గొని విజయవంతం చేసిన అన్ని రాజకీయ పార్టీల బీసీ వర్గాల నాయకులకు,తాజా,మాజీ ప్రజా ప్రతినిధులకు,బీసీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ టి.చిరంజీవులు రిటైర్డ్, చైర్మన్ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం మరియు రాష్ట్ర నాయకులకు పేరు, పేరున కృతజ్ఞతలు ?? బిసి హక్కుల పోరాట సభ నిర్వాహకులు

మహాన్ న్యూస్

# చేగువేరా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

చేగువేరా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 14 జూన్ 1928 రోజున మరణము, 9 అక్టోబర్ 1967 చేగువేరా ఎల్జె అని పిలుస్తారు ఈయన ఒక అర్జెంటీనా మార్క్సిస్టు విప్లవకారుడు వైద్యుడు రచయిత మేధావిగేరిల్ల నాయకుడు సైనిక సిద్ధాంతకుడు క్యూబన్ విప్లవంలో ప్రముఖ వ్యక్తి ఆయన మరణించిన తర్వాత అతని విలక్షణ శైలి కలిగిన ముఖ కృతి ప్రపంచవ్యాప్తంగా విప్లవ భావాల సంస్కృతికి ప్రపంచ చిహ్నంగా మారింది పుట్టింది 14 జూన్ 28 జన్మస్థలము రోసారియా అర్జెంటీనా మరణము 9 అక్టోబర్ 1967 వయసు 39 సంవత్సరాలు మరణశాలముబోలివియా ప్రధాన సంస్థలు 26 జూలై మూమెంట్ యునైటెడ్ పార్టీ ఆఫ్ ద క్యూ బ్యాన్ సోషలిస్టు 60 వేషం నేషనల్ లిబరేషన్ ఆర్మీ ఎశిశ్రీవఖు యుక్తవయసులో మెడికల్ విద్యార్థిగా ఉన్న చేగువేరా లాటిన్ అమెరికా అంత పర్యటించాడు అక్కడ ఉన్న బీదరికం చూసి పరివర్తన చెందినాడు ఈ పర్యటనలో అతని పరిశీలనతో ఏ దేశంలో దృఢంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ నూతన వలసవాదం సామ్రాజ్యవాదం ఫలితమేనని తుది నిర్ణయానికి వచ్చాడు దీనికి ఒకే ఒక్క పరిష్కారం ప్రపంచ తిరుగుబాటు అని భావించినాడు ఈ నమ్మకం అతన్ని అధ్యక్షుడు జక్కబో అర్బన్ ఆధ్వర్యంలోని ఘాటి మాల యొక్క సాంఘిక సవరణలలో పాలుపంచుకునేందుకు ప్రేరణ ఇచ్చింది అంతిమంగా అధ్యక్షునిపై సిఐఏ ప్రోత్బలంతో జరిగిన పదవీ స్థితి గువేరా యొక్క తీవ్రవాద భావజాలాన్ని దృఢపరిచింది తర్వాత మెక్సికో నగరంలో నివసిస్తున్నప్పుడు అతడు రౌండ్ ఫిడెల్ కాస్ట్రోలను కలిశాడు వారు జూలై 26 ఉద్యమంలో చేరి యుఎస్ మద్దతు ఇచ్చిన క్యూబా యొక్క నియంత భాటిస్తాను పదవి ఇచ్చితిని చేసేందుకు గ్రామాను అధిరోహించి క్యూబాను అక్రమించినాడు గువేరా త్వరలోనే విప్లవకారులలో ప్రముఖుడైన సైన్యంలో రెండవ స్థానానికి పదోన్నతుడైన బాటిష్ట పాలనను తొలగించడానికి చేసిన రెండు సంవత్సరాల గెరిల్లా పోరాటంలో ప్రముఖ పాత్ర వహించినాడు క్యూబా తిరుగుబాటు తరువాత గువేరా నూతన ప్రభుత్వంలో అనేక ప్రధాన పాత్రను పోషించినాడు ట్రిబునల్స్ లో యుద్ధ నేరస్తులుగా పరిగణించబడిన వారి యొక్క వినతులు ఫైరింగ్ దళాలను సమీక్షించడం పరిశ్రమల శాఖ మంత్రిగా వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టడం జాతీయ బ్యాంక్ అధ్యక్షునిగా క్యూబా సైనిక దళాల బోధన నిర్దేశకునిగా క్యూబన్ సౌమ్యవాదం తరపున దౌత్యమేతగా ప్రపంచ పర్యటనలు చేయడం వంటివి వీటిలో ఉన్నాయి ఈ విధమైన హోదాలు అతనిని బే ఆఫ్ ఫిక్స్ దాడిని తిప్పికొట్టిన సైన్యానికి శిక్షణ ఇవ్వడంలో 962 హ్యూమన్ మెజెన్స్ సంగతితతతో పాత్ర పోషించిన సోవియట్ అను ఆయుధ బాలిస్టిక్ మిస్సైలను క్యూబాకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించేటట్లు చేశాడు అంతేగాక ఆయన ఒక నైపుణ్యం గల రచయిత డైరిస్ట్ గెరిల్లా యుద్ధ తంత్ర పై ఒక మూలాధార పుస్తకాన్ని రూపొందించినాడు దానితోపాటు దక్షిణా అమెరికాలోని ఆయన జరిపిన యూత్ మోటార్ సైకిల్ యాత్ర జ్ఞాపకాల ఆధారంగా అధిక ప్రజా ఆదరణ పొందిన గ్రంధాన్ని కూడా రచించినాడు 1965లో క్యూబాను వదిలి కాంగో ఇష్కాన లోను తర్వాత బోలివియాడోను యుద్ధాలను ప్రేరేపించినాడు అక్కడ ఆయన సిఐఏ సహకార బోలివియన్ దళాలతో సంబంధం పడి ఉరి తీయబడ్డాడు మంచిగా చెడుగా తీరించబడ్డాడు అసంఖ్యాంక వ్రాయబడిన జీవిత చరిత్రలు జ్ఞాపకాలు వ్యాసాలు డాక్యుమెంటరీలు పాటలు చిత్రలలో భిన్న దృష్టి కోణాలలో దృష్టి కరించబడ్డాడు టైం మ్యాగజైన్ 20వ దశాబ్దపు 100 మంది అతి ప్రభావంతులైన

ఏర్నెస్టో "చే" గువేరా
June 14, 1928 – October 9, 1967



వ్యక్తులలో ఒకరిగా ఆయనను పేర్కొంది ఆల్బెట్రో కూడా తీసిన ఆయన చాయచిత్రం గివ్ ఎర్రి లో హీరో ఎకో చూపించబడింది ప్రపంచంలో అత్యంత ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్ గా ప్రకటించబడింది చేగువేరా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సుసంతాపం నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు యువ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

# గోదావరి పరులేకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

గోదావరి పరులేకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జనము 14 ఆగస్టు 1907 రోజున మరణము , 8 అక్టోబర్ 1996 ఒక స్వాతంత్ర సమరయోధురాలు రచయిత్రి మరియు సామాజిక కార్యకర్త ఆమె వారికి ఇష్టం మరియు కమ్యూనిస్టు సిద్ధాంతాలచే ప్రభావితులైనారు తన జీవితాన్ని రైతులు మరియు కార్మిక వర్గం కోసం పోరాడుతూ నడిపినారు ఆమె అదే సిద్ధాంతాలు కలిగిన మరో స్వాతంత్ర సమరయోధులు మరియు కార్యకర్త అయిన శ్యామ్ రావు పరులేఖరును వివాహం చేసుకున్నారు పుట్టింది గోదావరి గూకలే 14 ఆగస్టు 1807 పూణే మహారాష్ట్ర భారతదేశం మరణం, 8 అక్టోబర్ 1996 వయసు 89 సంవత్సరంలో ప్రసిద్ధి చెందింది అఖిల భారత కిసాన్ సభ దాద్రా మరియు నగర్ హవేలీ విముక్తి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ ఉద్యమం సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ జీవిత భాగస్వామి శ్యామ్ రావు పరులేకర్ అవార్డులు సాహిత్య అకాడమీ అవార్డు బాల్యం గోదావరి 1907 రోజున పూణే మహారాష్ట్ర లో జన్మించినారు ఆమె తండ్రి లక్ష్మణరావు కోకలే ఒక ప్రముఖ న్యాయవాది ఆమె సంపన్న కుటుంబంలో జన్మించింది అందుకు మంచి విద్యను అభ్యసించినారు ఆమె పేరుగూసన్ కళాశాల నుండి పట్టబదురాలై ఆ తర్వాత న్యాయ శాస్త్రం అభ్యసించింది మహారాష్ట్రలో న్యాయ శాస్త్రంలో పొట్ట బద్రులైన మొదటి మహిళా గా నిలిచినారు ప్రారంభ క్రియాశీలత తన కళాశాల సంవత్సరాలలో గోదావరి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి ఉద్యమంలో పాలుపంచుకున్నారు ఆమె వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని అందుకుగాను 1932లో జైలు పాలు అయ్యారు బ్రిటీష్ పాలనతో సుఖంగా ఉన్న ఆమె మిగతావాద కుటుంబానికి ఇది నచ్చలేదు ఆమె ఇంటిలి విడిచిపెట్టి బొంబాయిలో సాంఘిక సేవలో చేరాలని నిర్ణయించుకున్నారు సర్వెంట్ షాప్ ఇండియా సొసైటీలో చేరారు ఆమె మొదటి మహిళ జీవితకాల సభ్యురాలు 1937లో ఆమె మహారాష్ట్రలో అక్షరాస్యత ఉద్యమాన్ని నిర్వహించారు గృహ కార్మికులను శ్రామిక వర్గంలోని భాగంగా సంఘటితం చేసిన 1938లో 1939 లో ఆమె మహారాష్ట్రలోని తానే జిల్లాలో రైతులను సంఘటితం చేసినారు ఆమె తన పని కారణంగా బ్రిటిష్ వారిచే అనేకసార్లు ఖైదు చేయబడింది ఈ సమయంలో ఆమె తన భర్త శ్యామ్ రావు పరులేఖరును కలుసుకుంది అతను కూడా సర్వెంట్ ఆఫ్ ఇండియాలో సభ్యుడు మరియు అదే ప్రాంతంలో నిరసనలు నడుపుతున్నాడు గోదావరి నైట్ 10:30 లో శ్యామరావు పారుకులేను వివాహం చేసుకున్నారు గోదావరి మరియు శ్యామ్ రావు పారుకలేర్ సిద్ధాంతాలు సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ సిద్ధాంతాలతో ఏకీభవించలేదు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారి వద్ద ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకపోవడమే వారిని వదిలించుకోవాలని ఉత్తమ మార్గమని వారు నమ్మారు కొన్ని ఘర్షనుల తర్వాత వారు ఆ సంస్థను విడిచిపెట్టి 1939 లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు బ్రిటిష్ పాలనను కూల దోయడానికి కార్మిక వర్గాన్ని రైతులను సంఘటితం చేయడమే ఉత్తమ మార్గమని గోదావరి నమ్మారు ఆమె మార్క్సిజం నుండి ప్రేరణ పొందినాడు సిపిఐ నాయకులతో కలిసి ఆమె బొంబాయిలో కార్మిక వర్గం యొక్క మొదటి యుద్ధ వ్యతిరేకత సమ్మెను నిర్వహించినారు ఇతర నాయకులను పట్టుకున్న తర్వాత కూడా ఆమె నిరసనలకు నాయకత్వం వహించినారు ఆమె 1940 నుండి 1942 వరకు జైల్లో ఉన్నారు ఆ తర్వాత ఆమె రైతులను సంఘటితం చేయడం పై దృష్టి సారించినారు ఆమె అఖిల భారత కిసాన్ సభలో చేరి దాని మహారాష్ట్ర శాఖ అయిన మహారాష్ట్ర రాజ్య కిసాన్ సభను స్థాపించిన ఆమె సభకు ముద్దటి సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు ఆ తర్వాత ఆమె తన జీవితాన్ని తానేలోని వార్లి సమాజం యొక్క పోరాటానికి అంకితం చేసింది వీరిని ధనిక భూస్వాములు బలవంతపు మరియు వ్యక్తి చాకిల్లోకి నెట్టారు వారిని మహిళలు భూస్వాములచే అత్యాచారానికి గురి అయ్యారు మరియు మంత్రగత్తులుగా నిందించబడిన ఆమె తన భర్త శ్యామ్ రావుతో కలిసి 1945 నుండి 1947 వరకు వార్లి ఆదివాసి తెలుగు బాటకు నాయకత్వం వహించింది ఆమె ఉద్యమాలను తన జీవ మనోజ్ హో తో మానవుని జాగృతి అనే పుస్తకంలో నమోదు చేసింది స్వాతంత్రం తరువాత కూడా గోదావరి వార్లీరు మరియు ఆదివాసీల




హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు ఆమె 1961లో కలిసి ఆదివాసి ప్రగతి మండలి గిరిజన పురోగతి మండల ని స్థాపించినారు 1965లో శ్యామ్ రావు మరణం తర్వాత గోదావరి సిపిఐ ఎం కు నాయకత్వం వహించడం కొనసాగించారు 1986లో ఆమె అఖిల భారత కిసాన్ సభకు మొదటి మహిళా అధ్యక్షురాలు అయ్యారు ఆమె, 8 అక్టోబర్ 1996 రోజున మరణించినారు ఈరోజు గోదావరి పరుకలేరు గారి వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి ఘన నివాళు లర్పిస్తూ సంతాపంపర్కం కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు పిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరిక సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ఎస్సి కోడ్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి మనోహర్

# మహేందర్‌రెడ్డి కుటుంబానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 9:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్‌రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ శు క్రవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుడు మహేందర్‌రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్తు తిరుమల్‌రెడ్డికి సోదరుడు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుండ్ల జనార్దన్,వేణు, పుల్లూరి రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అడవి బాపు రాజు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




అడవి బాపురాజు గారి జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోడు మహేశ్వరం జననము, 8 అక్టోబర్ 1895 రోజున జన్మించినారు మరణము 22 సెప్టెంబర్ 1952 రోజున మరణించినారు బహుముఖ పరిజ్ఞాశాలి స్వాతంత్ర సమరయోధులు రచయిత కళాకారులు నాటక కర్త చిన్నతనం నుంచే సాహిత్యం పై ఆసక్తి చూపేవాడు 1922లో భారత స్వాతంత్రం సంగ్రామంలో పాల్గొని అరెస్టు అయినాడు జైలులో ఉండగా శాతవాహనుల నేపథ్యంలో సాగే హిమబిందు అనే నవల ప్రారంభించినాడు బందరు జాతీయ కళాశాలలో ప్రమోద్ కుమార్ చతో ఉపాధ్యాయ దగ్గర శిష్యలికం చేసి భారతీయ చిత్రకళలో నైపుణ్యం సాధించినాడు తిక్కన్న సముద్ర గుర్తులు లాంటి చిత్రాలు గీశాడు భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశాడు ఈ నవలకు ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిషత్తు వారి బహుమతి లభించింది 1934 నుంచి 1939 వరకు బందరు జాతీయ కళాశాల ప్రధానాచార్యుడిగా పనిచేసిన అదే సమయంలో కథలు రాశాడు 1939 లో శని రంగంలో ప్రవేశం చేసి అనసూయ ధ్రువ విజయం వీరాభాయ్ ఇలాంటి సినిమాలకు కళా దర్శకత్వం చేసినాడు 1942 నుంచి 1947 వరకు హైదరాబాద్ నుంచి వెలువడే మీ జాన్ పత్రికకు సంపాదకత్వం వహించినాడు ఈ సమయంలో తుఫాను గోన గన్నారెడ్డి కోనంగి నవలలు రచించినరు 1952 సెప్టెంబర్ 22వ తేదీన మద్రాసులో కన్నుమూసినాడు జన్మస్థలము జనము, 8 అక్టోబర్ 1895 రోజున భీమవరం పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మరణము 22 సెప్టెంబర్ 1952 వయసు 506 సంవత్సరంలో ఇతర నామములు బాపి బావ వృత్తి కవి చిత్రకారుడు పాత్రికేయుడు శని కళా దర్శకుడు తల్లిదండ్రులు కృష్ణయ్య తండ్రి సుబ్బమ్మ తల్లి తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచారంలో ఉన్న బావ బావ పన్నీరు పాట ఈయన రాసింది బావ అని పిలిచేవారు జననము విద్యభ్యాసము బాపిరాజు పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరంలో, 8 అక్టోబర్ 1895 రోజున ఒక నియోగి బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణయ్య సుబ్బమ్మ దంపతులకు జన్మించినాడు భీమవరం హైస్కూల్లో చదివి రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో బి.ఏ చదివి మద్రాస్ లా కాలేజీలో బిఎల్ పట్టా పొందినాడు సాహిత్య పాత్రికేయ రంగాలు ఇంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తర్వాత తన ఇతర వ్యాసం గాలలో కృషిని సాగించినాడు ఆ పనిని విరమించాడు 1934 నుండి 1939 వరకు బందరు నేషనల్ కాలేజీలో అధ్యాపకునిగా ప్రొఫెసర్ గా పని చేసినాడు 44 లో హైదరాబాద్ నుండి వెలువడే తెలుగు దినపత్రిక మీ జాన్ సంపాదకుడిగా పనిచేసినడు తర్వాత విజయవాడ ఆకాశం అని రేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నాడు నవ్య సాహిత్య పరిషత్ స్థాపించిన వారిలో బాపిరాజు ఒకడు చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించిన బాపిరాజుకు చిన్ననాటి నుండి కవితలు రాసే అలవాటు ఉండేది బాపిరాజు నవల నారాయణరావుకు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ అవార్డు లభించింది ఆయన చిత్రించిన చిత్రాలలో సముద్ర గుప్తుడు తిక్కన్న ప్రసిద్ధమయ్యాడు విశ్వనాథ సత్యనారాయణ గేయ సంపుటి కిన్నెరసామి పాటలు బాపిరాజు చిత్రాలలో వెలువడించినాయి 1922లో సహాయ నిరాకరణ ఉద్యమంలో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించినాడు తను జైలు శిక్ష అనుభవాలను తొలకరి అనే నవలలో పొందుపరిచినాడు సెప్టెంబర్ 22 1952 రోజున బాపిరాజు గారు మరణించినాడు ఈరోజు అడవి బాపురాజు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ముధోల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :09-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముధోల్‌లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల గొప్పతనానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కళాశాలలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలు కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతను వివరించారు. బతుకమ్మ పాటలు, సంప్రదాయ వేడుకల ద్వారా మన ప్రాంతీయ సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యతా భావాన్ని, సామాజిక స్పృహను, మన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. కళాశాలలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబురాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పడంతో పాటు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి. జై తెలంగాణ! జై బతుకమ్మ!

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :9 సంగారెడ్డి,** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు సంగారెడ్డిలోని సబిత దివ్యాంగుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, దాని ప్రాముఖ్యత మరియు మానసిక ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలని తెలిపారు. మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం వ్యక్తి అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యం, భావోద్వేగాలు మరియు వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఒత్తిడి, భయం, ఆందోళన లేదా నిరాశ వంటి సమస్యలు ఎదురైనప్పుడు వాటిని మనసులోనే దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నిపుణులతో మాట్లాడాలని తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, అవసరమైన సమయంలో తగిన సహాయం పొందడం బలహీనత కాదని, అది మంచి నిర్ణయమని వివరించారు. ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థికి సమాన గౌరవం, అవకాశాలు, ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా, వారిని గౌరవిస్తూ, విద్యా మరియు సామాజిక రంగాల్లో వారు అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యలపై సమాజంలో ఉన్న అపోహలు, వివక్ష తొలగించాల్సిన అవసరం ఉందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు ప్రేమ, ఆదరణ, సహకారం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులు విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి, వారికి అవసరమైన మద్దతు అందించడం ద్వారా వారి మానసిక శ్రేయస్సును మెరుగుపరచవచ్చని వివరించారు. అలాగే, విద్యార్థులు ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలని, తగినంత నిద్ర, సమతుల్య ఆహారం, శారీరక వ్యాయామం, సానుకూల ఆలోచనలు మరియు స్నేహపూర్వక వాతావరణం మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. ఇతరులతో తమ సమస్యలను పంచుకోవడం, అవసరమైనప్పుడు సహాయం కోరడం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం అలవరచుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు న్యాయ అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలోని బలహీన వర్గాలు, దివ్యాంగులు మరియు అర్హులైన వ్యక్తులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ న్యాయం, సమానత్వం మరియు గౌరవప్రదమైన జీవితం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థ తన వంతు పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిలో మానసిక ఆరోగ్య పరిరక్షణ, పరస్పర సహకారం, దివ్యాంగుల హక్కులు మరియు సమానత్వంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి

## ప్రజలకు చేరువలో న్యాయం..

చేవెళ్ల కోర్టు పరిధిలోకి మొయినాబాద్ క్రిమినల్ కేసులు

మొయినాబాద్ క్రిమినల్ కేసులు ఇక చేవెళ్ల కోర్టుకే!

ప్రజలకు ఊరట.. సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా

ఒకే ప్రాంతంలో న్యాయ సేవలు పొందే అవకాశం.. ప్రజల్లో హర్షం




మొయినాబాద్, అక్టోబర్ 9 (విజన్ పక్షం): మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిమినల్ కేసులను చేవెళ్ల కోర్టు పరిధిలోకి మార్చడంతో స్థానిక ప్రజలకు ఊరట లభించింది. ఈ మార్పుతో కోర్టుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గడంతో పాటు, ప్రయాణ సమయం, రవాణా ఖర్చులు ఆదా కానున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రెండు ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి మొయినాబాద్ పరిధిలోని సివిల్, ట్రాఫిక్, ఎక్సైజ్ (అబ్కారీ) కేసులు చేవెళ్ల కోర్టు పరిధిలో ఉండగా, క్రిమినల్ కేసుల కోసం మాత్రం రాజేంద్రనగర్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో ఒకే వ్యక్తికి వేర్వేరు కేసులు ఉంటే రెండు ప్రాంతాల్లోని కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఫలితంగా ప్రయాణ ఖర్చులు పెరగడంతో పాటు విలువైన సమయం కూడా వృథా అయ్యేది. మూడు బస్సుల ప్రయాణానికి ఇక ఉపశమనం! ముఖ్యంగా ప్రజా రవాణాపై ఆధారపడే వారికి ఈ మార్పు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. చేవెళ్ల కోర్టుకు సాధారణంగా ఒకే బస్సులో చేరుకునే అవకాశం ఉండగా, రాజేంద్రనగర్ కోర్టుకు వెళ్లేందుకు మూడు బస్సులు మారాల్సి వచ్చేదని స్థానికులు చెబుతున్నారు. ఇకపై ఈ ప్రయాణ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది. సామాన్యులకు ఆర్థిక భారం తగ్గే అవకాశం కోర్టు ప్రయాణాల కోసం రోజువారీ కూలీలు, రైతులు, చిన్న వ్యాపారులు పని మానుకుని వెళ్లాల్సి వచ్చే పరిస్థితులు ఉంటాయి. కోర్టు పరిధి మార్పుతో ప్రయాణానికి వెచ్చించే సమయం తగ్గితే, వారి పనులకు ఆటంకం తగ్గడంతో పాటు న్యాయపరమైన వ్యవహారాలను సులభంగా కొనసాగించుకునే అవకాశం ఉంటుంది. న్యాయవాదుల సమన్వయం, కేసుల విచారణకు హాజరయ్యే విషయంలోనూ ప్రజలకు వెసులుబాటు కలగవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఉపయోగకరమైన మార్పు మొయినాబాద్ ప్రాంత ప్రజలకు చేరువలో న్యాయ సేవలు అందుబాటులో ఉండటం సానుకూల పరిణామమని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే కేసుల విచారణ తేదీలు, సంబంధిత కోర్టు వివరాలను న్యాయవాదుల ద్వారా లేదా కోర్టు అధికారిక సమాచారం ద్వారా నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు. మొత్తంగా, క్రిమినల్ కేసులను చేవెళ్ల కోర్టు పరిధిలోకి మార్చడం వల్ల మొయినాబాద్ ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, న్యాయ సేవలను మరింత సులభంగా పొందే అవకాశం ఏర్పడిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ... అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.....



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 9-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.** మొగ్లి, ఎల్వీ, ఝరి-బి గ్రామసభల్లో భూ సమస్యలపై సమీక్ష.. రహదారులు, వంతెనలు, విద్యారంగ అభివృద్ధికి హామీ... తానూర్ మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించి, అర్హులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. తానూర్ మండలంలోని మొగ్లి, ఎల్వీ, ఝరి బి, ఝరి కె, ఝరి తండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో భూ సమస్యలు, భూసేకరణ, రహదారులు, విద్యారంగ సమస్యలపై చర్చించారు. మొగ్లి: పంజాబ్ ల్యాండ్స్ 22/ఏ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టాదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల నిర్మల్ కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తానూర్ మండలంలోని సుమారు 2,500 ఎకరాల భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులకు అందజేయాలని, రికార్డులను పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని సూచించారు. గ్రామ ప్రధాన రహదారి నిర్మాణంతో పాటు వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద వ్యవసాయ బాటల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్వీ: సుమారు 22 ఏళ్ల క్రితం 31 ఎకరాల భూమికి సంబంధించిన లావాదేవీలు జరిగిన నేపథ్యంలో, అనంతరం 81 ఎకరాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చిన అంశంపై గ్రామసభలో చర్చించారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు 28వ ప్యాకేజీ భూసేకరణలో వాస్తవ విస్తీర్ణానికి మించి భూములు నమోదయ్యాయన్న రైతుల సమస్యనూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రికార్డులను పరిశీలించి, బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు భూములకు సంబంధించిన ఆధారాలతో మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఝరి బి, ఝరి కె, ఝరి తండా: మూడు గ్రామాల పరిధిలోని 462 ఎకరాల్లో 124 ఎకరాలకు మాత్రమే పట్టాలు ఉండగా, మిగిలిన 340 ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్య కారణంగా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల ప్రయోజనాలు అందని రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో రహదారులు, వంతెనల నిర్మాణంతో పాటు వ్యవసాయ బాటల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు.గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దుబ్బాక డిపోలో బాణం విజయకేతనం

ఆరు ఓట్ల ఆధిక్యంతో వర్కర్స్ యూనియన్ గెలుపు

32 మంది అమర కార్మికులకు విజయాన్ని అంకితం చేసిన మచ్చ శ్రీనివాస్

- డిపో అభివృద్ధికి కృషి చేస్తాం
- అదనంగా పది బస్సులు.. శాశ్వత డిపో మేనేజర్ నియామకానికి కృషి
- కార్మికుల సమస్యలకు అండగా ఉంటాం



**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 9:** కార్మికుల ఐక్యతకు ఎన్నికల ఫలితం అద్దం పట్టింది. హోరాహోరీగా సాగిన పోరులో బాణం గుర్తు విజయాన్ని అందుకుంది. దుబ్బాక ఆర్టీసీ డిపోలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఆరు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందింది. ఈ విజయాన్ని ఆర్టీసీ కోసం ప్రాణాలర్పించిన 32 మంది అమర కార్మికులకు అంకితం చేస్తున్నట్లు దుబ్బాక డిపో గౌరవాధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ ప్రకటించారు.శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు డిపోలో పోలింగ్ నిర్వహించారు. మొత్తం 126 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాణం గుర్తుకు 66 ఓట్లు రాగా, నిచ్చెన గుర్తుకు 60 ఓట్లు పోలయ్యాయి. దీంతో తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్‌పై తెలంగాణ వర్కర్స్ యూనియన్ విజయం సాధించింది. అమరుల త్యాగానికి అంకితం ఈ సందర్భంగా మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దుబ్బాక డిపో కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో కార్మికులు బాణం గుర్తుకు ఓటు వేసి యూనియన్‌ను గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయాన్ని ఆర్టీసీ కోసం పోరాడి అమరులైన 32 మంది కార్మికులకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. డిపో అభివృద్ధికి ప్రత్యేక కృషి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో డిపో అభివృద్ధికి కృషి చేస్తామని మచ్చ శ్రీనివాస్ తెలిపారు. దుబ్బాక డిపోకు అదనంగా మరో పది బస్సులు తీసుకురావడంతో పాటు శాశ్వత డిపో మేనేజర్‌ను నియమించేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ డిపో అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక డిపో అధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి ఏ. మహేందర్‌రెడ్డి, కోశాధికారి యాదబాబు, ఆర్టీసీ కార్మికులు మంతూరి రమేష్, ఎండీ అజీముద్దీన్, బిక్షపతి, పెంటీ బాలకిషన్, తిరుపతి, ఆశయ్య, పెద్ద ముత్యం, రవి, శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ గ్రామ పంచాయతీగా సైదాపూర్ ఎంపిక.. సర్పంచ్ రాధిక రామగౌడ్‌ను అభినందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్--



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9** సంగారెడ్డి నియోజకవర్గంలోని సైదాపూర్ గ్రామ పంచాయతీ టీబీ ముక్త్ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధిక రామగౌడ్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సర్పంచ్ రాధిక రామగౌడ్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారుల సేవలను ఆయన ప్రశంసించారు. ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామాల పాత్ర కీలకం అని పేర్కొంటూ, గ్రామస్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, టీబీ లక్షణాలను ముందుగానే గుర్తించడం, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడటం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. సైదాపూర్ గ్రామం సాధించిన ఈ గుర్తింపు ఇతర గ్రామ పంచాయతీలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## భవానీ దీక్ష తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :** 9-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. కరీంనగర్ మహాశక్తి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ 11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి.. దసరా వరకు ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తనను కలిసేందుకు వచ్చేవారిని ఆలయ ఆవరణలోనే కలుస్తారు.. ఇందుకోసం ప్రత్యేక గుడారం ఏర్పాటు ఈనెల 11 నుంచి మహాశక్తి ఆలయంలో అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

## మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా ఎన్ఎస్ యు ఐ నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన ఎం రాకేష్ ముదిరాజ్.



**మహాను న్యూస్ అక్టోబర్ 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** చింతల్ డివిజన్ కు చెందిన ఎం రాకేష్ ముదిరాజ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గుడ్బలాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంతరెడ్డిని మర్యాదపూర్వకంగా, ఆశీస్సులు అందుకోవడానికి కలువగా హనుమంత రెడ్డి రాకేష్ ముది రాజుకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి నియామక పత్రాన్ని ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా ఎన్నికైన విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఎం రాకేష్ ముది రాజుకు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి నిరంతర కృషి చేస్తూ విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ఎన్ ఎస్ యు ఐ సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు భవిష్యత్తులలో ఇలాంటి మరి ఎన్నో ఉన్నంత పదవులు చేపట్టి ప్రజలకు మరియు విద్యార్థులకు సేవలు అందిస్తూ రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## చిత్రపటములో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక అలా

కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మన్నె రాజు.



**మహాను న్యూస్ అక్టోబర్ 9 మేడ్చల్ విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** అక్టోబర్ 9 తేదీ శుక్రవారం రోజున హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీమతి ప్రియాంక ఆలా మేడమును కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీ మన్నె రాజు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంపై చర్చ జరిపిన అంశాలపై కలెక్టర్ మేడం సానుకూలంగా స్పందించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు







**మహాన్ న్యూస్ చీఫ్ ఎడిటర్ సుజాత.** శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానాకాలం 2026 పంటల పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయ కార్యకలాపాలు, యాసంగి సాగు ప్రణాళిక, తాగునీటి సరఫరా, ఉపాధి పనులు, జల సంరక్షణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైందని, అక్టోబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వర్షపాత లోటు 99 శాతంగా ఉందని తెలిపారు. వానాకాలం 2026లో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 1.31 కోట్ల ఎకరాలకు పైగా సాగు నమోదైనట్లు పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా పంటలు వాడిపోతున్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, ముఖ్యంగా పత్తి, వరి తదితర పంటలపై వర్షాభావ ప్రభావాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి యాసంగి 2026--27 సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 65.89 లక్షల ఎకరాల్లో సాగు జరిగే అవకాశం ఉందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. గత యాసంగి సీజన్‌తో పోలిస్తే సాగు విస్తీర్ణం 29.3 శాతం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, సాగునీటి వనరులను పరిగణనలోకి తీసుకొని సాగు ప్రణాళిక రూపొందించాలని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహపరుస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు ఐడీల నమోదు పూర్తి చేయడంతో పాటు వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించాలి గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా మిషన్ భగీరథ, సాగునీటి, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, ప్రజారోగ్య ఇంజినీరింగ్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని 14, గోదావరి నది పరివాహక ప్రాంతంలోని 20 జలాశయాల ద్వారా తాగునీటి అవసరాలు తీర్చుతున్నందున, ఏడాది అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేతిపంపులు, నీటి సరఫరా పథకాలు, బహిరంగ బావులు సక్రమంగా పనిచేసేలా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

ఉపాధి పనులు, జల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి గ్రామీణ ప్రాంతాల్లో వి.బి.-జి. రామ్ జి పథకం కింద కూలీలకు ఉపాధి కల్పిస్తూ పనులను వేగవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద నిర్దేశించిన మ్యాజిక్ సోక్‌పిట్లు, ఫామ్ పాండ్లు, పెర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద కమ్యూనిటీ సోక్‌పిట్లు నిర్మించడంతో పాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా అవసరమైన జల సంరక్షణ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.

౿ వర్షాభావ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి ౿ యాసంగి సాగు ప్రణాళిక, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి ఆదేశాలు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వానాకాలం పంటల పరిస్థితులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి 2026--27 సాగు ప్రణాళిక రూపొందించాలని, తాగునీటి సరఫరా, గ్రామీణ ఉపాధి పనులు, జల సంరక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను వేగవంతం చేస్తూ, తెలంగాణ జలసిరి, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల కింద జల సంరక్షణ నిర్మాణాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సీపీఓ సౌమ్య, మిషన్ భగీరథ అధికారి రాజేశ్వర్ రావు, జిల్లా భూగర్భ జలాల అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.ద

## హెచ్ సి యు డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి విజయకేతనం



**మహాన్ న్యూస్, హైదరాబాద్ ,అక్టోబరు 9:** కార్మికుల ఐక్యతకు ఎన్నికల ఫలితం అద్దం పట్టింది. హోరాహోరీగా సాగిన పోరులో రాష్ట్ర స్థాయి గుర్తింపు లో బస్సు గుర్తు విజయాన్ని అందుకుంది..హెచ్ సి యు ఆర్టీసీ డిపో స్థాయి లో నిచ్చెన గుర్తు విజయాన్ని అందుకుంది...శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు డిపోలో పోలింగ్ నిర్వహించారు. . దీంతో తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ కూటమి విజయం సాధించింది. .కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ డిపో అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ సి యు డిపో ప్రెసిడెంట్ లక్ష్మణ్ , సెక్రటరీ నార్య, అడ్వైజర్ బాబురావు,ట్రెజరి నర్సిములు, శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ యుగేందర్, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హారిత, నాగలక్ష్మి, కవితవాణి భూమయ్య, మల్లయ్య, మరియు డ్రైవర్, కండక్టర్, గ్యారెజీ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ కి మద్దతుగా సంగారెడ్డి లో జగ్గారెడ్డి 'సేవ్ అవర్ ఓట్స్' అనే వినూత్న కార్యక్రమం..




ఝుఘ్రుఅ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి **అక్టోబర్ 9** జగ్గారెడ్డి ఆధ్వర్యం లో సంగారెడ్డిలో బ్యాలెట్ బాక్స్ ఉద్యమం ఓటర్ల పేర్లు, బూత్ నంబర్లు, సందేశాలతో బ్యాలెట్ బాక్స్‌లో వినతులు.. ఓటు హక్కు పరిరక్షణ పోరాటానికి సంఘీభావం ఓట్ చోరీకి పాల్పడుతున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి రాహుల్ గాంధీ ని ఇదే విషయం లో రాష్ట్రపతి ని కలిశారు, ఆయనకు మద్దతుగా సంగారెడ్డి నుండి రాష్ట్రపతి కి ఓట్ కార్డు లు పంపిస్తున్నాను ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డిలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సేవ్ అవర్ ఓట్స్' పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన బ్యాలెట్ బాక్స్ ద్వారా ప్రజలు తమ సంఘీభావాన్ని తెలియజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ పేర్లు, పోలింగ్ బూత్ నంబర్లు రాసి, తమ ఓట్లను కాపాడాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేస్తూ సందేశాలను బ్యాలెట్ బాక్స్‌లో వేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తాము అండగా ఉన్నామని ఈ సందేశాల ద్వారా తెలియజేశారు. ఓటు హక్కు పరిరక్షణ అనేది కేవలం రాజకీయ నాయకులకు సంబంధించిన అంశం కాదని, ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన విషయమని ఈ కార్యక్రమం ద్వారా జగ్గారెడ్డి చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రజల నుంచి నేరుగా సందేశాలను సేకరించడం ద్వారా ఓటు హక్కుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో మద్దతును కూడగట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ "ఓటు హక్కు పౌరుడి గొంతుక. ఆ ఓటును కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడంతో సమానం. సంగారెడ్డి ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీకి బలమైన సందేశాన్ని పంపించారు. ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటంలో తామంతా భాగస్వాములమని చాటిచెప్పారు. ఇది ఒక్క నాయకుడి పోరాటం కాదు.. ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కును కాపాడుకునేందుకు సాగుతున్న సమష్టి పోరాటం."ఈ వినూత్న కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీ ఓటు హక్కుల పరిరక్షణ పోరాటానికి ప్రజల మద్దతును తెలియజేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన అవసరాన్ని జగ్గారెడ్డి గుర్తు చేశారు.తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో 73 లక్షల ఓట్లను తొలగించారని, 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఓట్ల చోరీ కారణంగానే బీజేపీ ఎంపీలు గెలుస్తున్నారని, వారి మద్దతుతో మోడీ ప్రధాని అవుతున్నారని విమర్శించారు. ఇదే పద్ధతిలో నాలుగోసారి ప్రధాని అయ్యేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మోడీ, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజల ఓట్లను చోరీ చేస్తున్నారని జగ్గారెడ్డి ఆరోపించారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు ఓట్లను దొంగిలించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశ పౌరుల హక్కులను, ముఖ్యంగా ఓటు హక్కును పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోనని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు చేస్తున్నారని, ఓటు హక్కు పరిరక్షణ అంశంపై రాష్ట్రపతిని కలవనున్నారని చెప్పారు. ఆయన పోరాటానికి సంఘీభావంగా సంగారెడ్డిలో నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.. ప్రజల ఓటు హక్కును కాపాడాలి" అని డిమాండ్ చేశారు.

## తానూరు లో ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మల సంబరాలు



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్,శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం అక్టోబర్ 09** నిర్మల్ జిల్లా తానూరు మండలంలో శ్రీ వాగ్దేవి విద్యానికేతన్ హై స్కూల్, శ్రీ వివేకానంద అప్పర్ ప్రైమరీ స్కూల్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగింది. రేపటి నుండి దసరా సెలవులు ఉన్నందున ముందుగానే బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. శ్రీ వాగ్దేవి విద్యానికేతన్ హై స్కూల్ లో ప్రిన్సిపాల్ అరవిందు రెడ్డి, అవినాష్, ఉషా కిరణ్మయి గారు అలాగే శ్రీ వివేకానంద అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ విశాల్ గారు,నర్సింగ్ గారు బతుకమ్మకు పూజ చేసి కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. స్కూల్ ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పూలతో బతుకమ్మను పేర్చి అందంగా తయారు చేయడం జరిగింది.బతుకమ్మ పాటలతో డాన్స్ చేస్తూ అంగ రంగా వైభవంగా బతుకమ్మను సాగానంపడం జరిగింది.

## ఎన్నికల్లో రాష్ట్ర గుర్తింపు సంఘంగా ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తు గెలుపు స్థానిక గుర్తింపు సంఘంగా 5 రీజియన్ లలో ఏవీఖ గెలుపు..

యూనియన్ రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు



**మహాన్ న్యూస్ 24/7. హైదరాబాద్ అక్టోబర్ 9.** రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం జరిగిన టిజి ఎస్ ఆర్ టి సి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తు విజయం వైపు దూసుకు వెళ్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల నుంచి సమాచారం అందింది. హైదరాబాదులోని యూనియన్ రాష్ట్ర కార్యాలయం వద్ద ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం రాత్రి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ మూర్తి, యూనియన్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు అహ్మద్ అలీ, డి గోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జె రాఘవులు, ఉపాధ్యక్షులు జిడి ప్రసాద్ రెడ్డి, బాల్రెడ్డి, మనోహర్, రామ్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, ఎం ఏ మజీద్, ప్రభాకర్, ప్రవీణ్, రాఘవేందర్, సి హెచ్ బి రెడ్డి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.ఈ విజయం కార్మిక విజయం గా భావిస్తూ యావత్ కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపిన ఈదురు వెంకన్న ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి

## కళాశాలలో తెలుగు అధ్యాపకులకు ఘన సన్మానం




**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక.** తేదీ :09:10-2026 ముధోల్ మండల ప్రతినిధి, కత్తి దశరథ్, నిర్మల్ జిల్లా..లోకేశ్వరం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులు బి . విట్టల్ గారిని ఘనంగా సన్మానించారు. ఏంఎల్యే పవార్ రామారావు పటేల్ అన్నగారి పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల్లో ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేయగా, లోకేశ్వరం జూనియర్ కళాశాల నుండి తెలుగు అధ్యాపకులు బి . విట్టల్ గారు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ . విజయలక్ష్మి మాట్లాడుతూ.. తమ కళాశాల అధ్యాపకులు ఉత్తమ అధ్యాపకులుగా ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమని అన్నారు. అనంతరం కళాశాల తరపున బి. విట్టల్ గారిని గారిని శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలులి



**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక తేదీ: 09-10-2026** ముధోల్ మండల ప్రతినిధి నిర్మల్ జిల్లా. లోకేశ్వరం: తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ పండుగ, పూల పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ . విజయలక్ష్మిలి గారి ఆధ్వర్యంలో, అధ్యాపక బృందం సహకారంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణ మొత్తం పూలతో, రంగురంగుల బతుకమ్మలతో నిండిపోయి పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థినులంతా సంప్రదాయ పట్టు పరికిణీ ఓణీలు ధరించి, తంగేడు, గునుగు, బంతి, చేమంతి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. గౌరమ్మను పూజించి, "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ సుందరమైన బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాహలంగా, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కళాశాల ప్రాంగణాన్ని మార్మోగించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను, బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు, అధ్యాపకులు కలిసి కళాశాల సమీపంలోని చెరువు గట్టు వద్దకు వెళ్లి సంప్రదాయబద్ధంగా బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ . విజయలక్ష్మి గారితో పాటు అధ్యాపకులు కే . గౌతమ్, బి విఠల్, ఎన్,వెంకటేశ్వర్లు, కే . వినోద్ కుమార్, జి . ప్రేమిల రాణి, జి . శ్రీనివాస్, కే . సవిత, జీ . చిన్నయ్య, డి . మహేందర్, జి . సాయినాథ్, ఏ . హరీష్, అన్వసేతర సిబ్బంది కే.శ్రీజ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐపీఎస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆల్ ఇండియా యువజన సంఘం పంబల్ల దుర్గాప్రసాద్





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్:09** ఈ రోజు సంగారెడ్డి జిల్లా కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి ఎస్పీ పరితోష్ పంకాజ్ ఖూా గార్కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, ఆర్గనైజ్ సెక్రెట్రీ పవన్ పోతురాజు, జిల్లా కార్యదర్శులు మోహన్ రావు పాటిల్ , గోపాల్ నాయక్,మొగులయ్య గార్లు పాల్గొనడం జరిగింది.

## ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు



**మహాన్ న్యూస్ 24/7. హైదరాబాద్ అక్టోబర్ 9.** రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం జరిగిన టిజి ఎస్ ఆర్ టి సి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తు విజయం వైపు దూసుకు వెళ్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల నుంచి సమాచారం అందింది. హైదరాబాదులోని యూనియన్ రాష్ట్ర కార్యాలయం వద్ద ముషీరాబాద్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం రాత్రి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు కృష్ణ నేత, చీఫ్ అడ్వజర్ కైలాసం, డిపో సెక్రటరీ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ట్రె జరర్ పరమేష్, మోసిన్, జనార్దన్, రామలింగేశ్వర్, నరేందర్, రఘు వంశీ, యోగేందర్, తదితరులు పాల్గొన్నారు.